సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
మంగళవారం | 11 | జూన్ | 2024 | పేజీలు : 8





# ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా

2లో



# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ సూర్య ప్రతినిధి , జూన్ 10, మేజర్ న్యూస్: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు మిగతా 2లో..

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



వరంగల్ టౌన్, జూన్ 10, మేజర్ న్యూస్: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను సకాలంలో పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారుల ను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మిగతా 8లో..

# గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ ప్రతినిధి, జూన్ 10,మేజర్ న్యూస్ (సూర్య): ప్రజల నుండి స్వీకరించిన గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ లోని ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో మిగతా 2లో..



# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

వర్షాకాలం మూడు నెలలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

2లో

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ, జూన్ 10, మేజర్ న్యూస్: ప్రజావాణిలో వివిధ సమస్యలతో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మిగతా 8లో..

# గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మొదటి పేజీ తరువాయి..

నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో పాటు అదనపు కలెక్టర్ లోకల్ బాడీ లెనిన్ వత్సల్ టోప్పో , అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ గార్లు పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో ( 113 ) దరఖాస్తులు వివిధ సమస్యల పైన వచ్చాయి. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు ఎండర్స్ చేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.ఈ గ్రీవెన్స్ లో సీఈఓ నర్మద, జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

**సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి**

**జిల్లా కలెక్టర్ కలెక్టర్ భవేశ్‌మిశ్రా**

భూపాలపల్లి రూరల్ జూన్ 10,మేజర్ న్యూస్ సూర్య :ప్రజావాణి కార్యక్రమంలో వచ్చి ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని, ప్రజలు అందచేసిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు.సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 52 దరఖాస్తులను ఆయన స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖలకు ఆయన ఎండార్స్మెంట్ చేశామని ఆయన పేర్కొన్నారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బల్దియాలో ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం

**ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించిన అదనపు కమీషనర్ వివిధ విభాగాల ఉన్నతాధికారులు**





కార్పొరేషన్ సూర్య, జూన్ 10, మేజర్ న్యూస్: ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్ తో పాటు బల్దియా కు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు హాజరై ప్రజల నుండి వినతులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఈ కృష్ణారావు రావు, సి ఎం హెచ్ ఓ డా.రాజేష్, బయలజిస్ట్ మాధవ రెడ్డి హెచ్ ఓ రమేష్,డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



**హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

మొదటి పేజీ తరువాయి..

మొత్తం 111 దరఖాస్తులను స్వీకరించారు. మున్సిపల్ శాఖ 17 , భూ సర్వే 02 , డి.ఈ.ఓ 05, మెడికల్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ 02 , జిల్లా పంచాయతీరాజ్ 03 , ఎస్.సి డెవలప్మెంట్ 01, ఆర్.డి.ఓ 06 , ఏం.జి.ఎం సూపరింటెండ్ 03 , తహసిల్ కార్యాలయానికి సంబంధించి ధర్మసాగర్ , కాజీపేట చెరో 05 , రెసిడెన్షియల్ ఆర్.సి.ఓ 02 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ , అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్ రెడ్డి , డి.ఆర్.ఓ వై.వి గణేష్ , డి.ఆర్.డి.ఓ పి.డి పద్మజ తో కలిసి దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మున్సిపల్ , భూ సర్వే అండ్ ల్యాండ్ రీకారడ్స్ రెవెన్యూ , మెడికల్ అండ్ హెల్త్ పరిధిలోని వచ్చిన అన్ని సమస్యల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వారి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ పి.డి నగా పద్మజ , డి.ఎం.అండ్.హెచ్.ఓ సాంబశివరావు ,జడ్.పి సీ.ఈ.ఓ వేధావతి, జి.ఏం ఇండస్ట్రీస్ జి.ఏం హరిప్రసాద్ , సివిల్ సప్లైస్ ఇన్చార్జి నరసింహా రావు , ఐ అండ్ పి.ఆర్ డి.ఈ భూపాల్ , ఎడ్యుకేషన్ సూపరిండెంట్ శ్రీనివాస్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి




**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**వర్షాకాలం మూడు నెలలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**ఆర్ అండ్ బి, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు**

**వెంటనే మరమ్మత్తు పనులను ప్రారంభించాలి**

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 10 (మేజర్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం కలేక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూ శాఖ కు సంబంధించినవి (20), ఉద్యోగాలకు సంబంధించినవి (09), పెన్షన్ కు సంబంధించినవి (09), ఇతర శాఖలకు సంబంధించినవి (17), మొత్తం (55) దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి లతో కలిసి దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలం మూడు నెలలు జిల్లా అధికారులు, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఆర్ అండ్ బి, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు వెంటనే మరమ్మత్తు పనులను ప్రారంభించాలని, వర్షాల నేపథ్యంలో రెడ్ జోన్ లో ఉండే ప్రాంతాల పై అధికారులు అప్రమత్తంగా ఉండాలని తమ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ శ్రీనివాస్ కుమార్, డిఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, జిల్లా పశువైద్యాదికారి జె రవికుమార్, డిఈఈ టీజి ఎన్పీడీసీఎల్ పి నాగేశ్వరరావు, ఇరిగేషన్ అప్పలనాయుడు, డిఈఓ పాణిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ చంద్ర, మత్స్య శాఖ అధికారి శ్రీపతి, డిసిఓ సర్దార్ సింగ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సిఎన్ జి గ్యాస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### ఎస్ఐ మచ్చ సాంబమూర్తి

### సునీత పిల్లింగ్ స్టేషన్‌లో సిఎన్ జి సేవలు ప్రారంభం

గణపురం జూన్ 10 మేజర్ న్యూస్ సూర్య: సిఎన్ జి గ్యాస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని గణపురం ఎస్ఐ మచ్చ సాంబమూర్తి అన్నారు. సోమవారం మండలంలో ని చెల్పూర్ సునీత ఫిల్లింగ్ స్టేషన్ లో వాహనాల గ్యాస్ సేవలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సోమవారం నుండి అధికారికంగా కార్లు ఆటోల సౌకర్యార్థం సిఎన్ జి గ్యాస్





సేవలు ప్రారంభమయ్యాయని వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెగా కంపెనీ ఆధ్వర్యంలో గ్యాస్ సేవలు వాడుకలోకి వచ్చాయని గతంలో గ్యాస్ వినియోగించే వాహనాలు వరంగల్ వెళ్లాల్సి వచ్చేదని జయశంకర్ జిల్లాలో మొట్టమొదటిసారిగా సునీత ఫిల్లింగ్ స్టేషన్ ను ఎంపిక చేసి గ్యాస్ సేవలను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు దీంతో వాహనదారులకు ఎంతో మేలు కలుగుతుందని ఎస్ఐ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సునీత ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు లక్కం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌లో 368వ ర్యాంకు సంపాదించిన పాయం సాయి వెంకటకృష్ణ



వాజేడు జూన్ 10 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలంలోని గుమ్మడిదొడ్డి గ్రామానికి పాయం సాయి వెంకట కృష్ణ తండ్రి ప్రసాద్ 2014 సం. గాను జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో 368వ ర్యాంకు సంపాదించాడు. తండ్రి ప్రసాద్ పోస్టుమాస్టర్‌గా విధులను నిర్వహిస్తూ ఎంతో కష్టపడి చదివించాడు. ప్రసాద్ కరోనా సమయంలో మృతి చెందడంతో పెద్దదిక్కు కోల్పోయిన వెంకట సాయి కృష్ణ దృఢ సంకల్పంతో ముందుకు వెళుతూ మంచి ర్యాంకు సాధించిన ఏకైక విద్యార్థి గా పేరు తెచ్చుకున్నాడు. ఇంతవరకు మండల వ్యాప్తంగా ఎ విద్యార్థికి కూడా ఇంత మంచి ర్యాంక్ వచ్చిన దాఖలు లేవు ఈ విషయాన్ని తెలుసుకున్న రాజకీయ నాయకులు గ్రామస్తులు ఆ విద్యార్థి మరెన్నో ఉన్నత చదువులు చదివి మంచి ర్యాంకులు సంపాదించి మండలానికి మంచి పేరు తెచ్చే విధంగా ఉండాలని సూచిస్తూ అభినందనలు తెలియజేశారు.

## బాధితకుటుంబానికి వ్యాయామఉపాధ్యాయ సంఘం చేయూత

### పిఈటిఏటిఎస్ జిల్లా అధ్యక్షులు రాజేందర్

నెల్లికుదురుజూన్10 మేజర్ న్యూస్(సూర్య): మండలంలో ఇటీవల మరణించడంతోఆదిత కుటుంబా నికి వ్యాయామ ఉపాధ్యాయ సంఘం చేయుతనందిస్తుందని టి ఈ టి ఏ టి ఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము రాజేందర్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పిఈటిఏటిఎస్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో ఆలేరు జిల్లా పరిషత్ హై స్కూల్ లోపి ఈటీ గా పనిచేస్తున్నభూక్య కిషన్అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి55 వేల రూపాయల,15 సంవత్సరాల పోస్టల్ డిపాజిట్ ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు జి నాగయ్య,ఎస్ జిఎఫ్ఐ సెక్రటరీ జ్యోతి, రాష్ట్ర ఉపాధ్యక్షులుఐలయ్య,మాజీ ఫిజికల్ డైరెక్టర్ వెంకటయ్య,జిల్లా కార్యదర్శి విజయ్ చందర్, కొప్పుల శంకర్, కంచర్లప్రభాకర్, సునీల్, శ్రీనివాస్, బిక్షపతి పాల్గొన్నారు.



## ఘనంగా డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ జన్మదిన వేడుకలు

### ఎమ్మెల్యే చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలు



నెల్లికుదురు జూన్ 10 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోనిరత్తిరాం తండా కు చెందిన గుగులోతు బాలాజీ నాయక్ నిరుపేద కుటుంబం నుంచిరాజకీయ రంగంలో దినదినాభివృద్ధి చెందుతూకార్యకర్త నుండి డిసిసి ఉపాధ్యక్షుని స్థాయికిఎదిగిన వ్యక్తి బాలాజీ నాయక్ సోమవారం మహబూబాబాద్ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోబాలాజీ నాయక్ జన్మదిన వేడుకలనుఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించి,కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుసీనియర్ నాయకులునాయిని సత్యపాల్ రెడ్డి,వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గోగుల అశోక్,మండల నాయకులు కొప్పు శ్రీను, రావుల సతీష్,బాలాజీ నాయక్,రత్తిరాంతండ గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోతు సురేష్,దేవేందర్,రమేష్ నాయక్ తదితరులు ఉన్నారు.

# పొదుపులతో గౌడ కుల కుటుంబాల పురోగతి

### ఘనంగా నర్సంపేట గౌడ సంక్షేమ

### సహకార పరిమితి సంఘం 2 వ వార్షికోత్సవ సభ



నర్సంపేట జూన్ 10 మేజర్ న్యూస్ (సూర్య ): నెల నెల పొదుపులు చేసుకోవడం వలన గౌడ కులస్తుల కుటుంబాలు భవిష్యత్తులో పురోగతి పొందుతాయని గౌడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గండి లింగయ్య గౌడ్ అన్నారు.నర్సంపేట డివిజన్ గౌడ సంక్షేమ సహకార పరిమితి సంఘం ద్వితీయ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం పట్టణంలోని పద్మశాలి గార్డెన్స్ లో అధ్యక్షులు గండి లింగయ్య గౌడ్ అధ్యక్షతన జరుగగా ప్రధాన కార్యదర్శి మాచర్ల ఐలుమల్లు గౌడ్ సంఘ నివేదిక సమర్పించారు. సంఘంలో నిధులు రూ.1 కోటి 13 లక్షల 61 వేల 433 మొత్తంగా కాగా ప్రతి సభ్యుని వాటా రూ.29 వేల 80 ఉండగా అందులో మొత్తం ఖర్చులు రూ.1లక్షా 65 వేల 410 లు అయినట్లు ఆర్థిక కార్యదర్శి గండి రాము గౌడ్ ప్రవేశపెట్టగా మహా సభలు హాజరైన సభ్యులు ఆమోదించారు.అనంతరం సంఘ అభివృద్ధి కోసం పలు విధాలుగా చర్చించుకున్నారు. గౌడ వెల్ఫేర్ కమ్యూనిటీ భవన ఏర్పాటు, ప్రతి సభ్యునికి గ్రూపు ఇన్సూరెన్స్ చేయించుటకు 2 లక్షల వరకు సాధారణ ఋణము మంజూరు లాంటి అంశాలు తీర్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు లింగయ్య గౌడ్ మాట్లాడుతూ గౌడకుల ఐక్యత కోసం, సంక్షేమం కోసం ఒకరికొకరు సహకరించుకోవాలని తెలిపారు.ఈ మహాసభలో కార్యవర్గ సభ్యులు బూర అశోక్ గౌడ్,ఊడుగుల శ్రీనువాస్ గౌడ్,బూర వేణు గౌడ్,రావుల లక్ష్మీనారాయణ గౌడ్, గంధం చంద్రమౌళి గౌడ్,కక్కేర్ల అశోక్ గౌడ్,గండి నర్సయ్య గౌడ్,కందుకూరి జనార్దన్ గౌడ్,వల్లాల శ్రీహరి గౌడ్,నవీన్ కుమార్ గౌడ్ ,చీకటి శోభారాణి గౌడ్,దొంతి శ్రీలత గౌడ్,రామగోని సుధాకర్ గౌడ్,గొడిశాల భాస్కర్ గౌడ్,గండి సంతోష్ గౌడ్ ,ఆనంతుల రమేష్ గౌడ్,కారుపోతుల విజయకుమార్ గౌడ్,తాళ్లపెళ్ళి చంద్రమౌళి గౌడ్,పంజాల వెంకట్ గౌడ్,జూలూరి హరిప్రసాద్ గౌడ్,తాళ్లపెళ్ళి కృష్ణ గౌడ్,కందుల శ్రీనివాస్ గౌడ్,గుల్లపెల్లి ఉమెందర్ గౌడ్ ,గిరగాని సాంబయ్య గౌడ్,వేముల సాంబయ్య గౌడ్,నాగేళ్లి వెంకటనారాయన గౌడ్,సోల్తీ సారయ్య గౌడ్,దొమ్మతి సత్యం గౌడ్,డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్,గండి యాదగిరి గౌడ్,పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్,తాబేటీ రవి గౌడ్ గారు పాల్గొన్నారు.

# పక్కాగా ఇంటింటి సర్వే నిర్వహించాలి

### 10 రోజుల్లో సర్వే ప్రక్రియ పూర్తి కావాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

గణపురం జూన్ 10 మేజర్ న్యూస్ సూర్య:స్వర్వే ప్రక్రియ పక్కాగా జరగాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. సోమవారం గణపురం. మండలం, కర్కపల్లి ఎస్సి కాలనిలో నేటి నుండి ప్రారంభమైన మంచి నీటి సరఫరా సర్వే ప్రక్రియను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇంటింటి సర్వే చేపట్టినట్లు తెలిపారు. రానున్న 10 రోజుల్లో ఈ ప్రక్రియ మొత్తం పూర్తి కావాలని అన్నారు. సర్వేలో ప్రతి ఇల్లు తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. సమస్యలు, లోపాలను క్షేత్రస్థాయిలో వివరాలు సేకరణ చేయనున్నట్లు తెలిపారు.ఇంటింటికి మంచినీరు అందించేందుకు జిల్లాలో దాదాపు 97,791 వేల ఇళ్లకు నల్లా కనెక్షన్లు ఇచ్చినట్లు తెలిపారు. సర్వే ప్రక్రియలో వివరాలు నమోదుకు ఎంత సమయం పడుతుందన్నది నమోదు చేస్తున్న వివరాలను ఆయన పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు అందజేశారు. ఏ ఒక్క ఇల్లు విడిచి పెట్టకుండా అన్ని ఇళ్ల సర్వే చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో చాలా ఇళ్లకు నీరు అందడం లేదని, పైపులైన్లు పగిలిపోయి, వాల్వ్





లీకేజీలతో నీరు వృథా అవుతోందనే ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో జిల్లాలోని 241 గ్రామ పంచాయతీలు, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంటిని సర్వే చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన విధంగా సర్వే 10 రోజుల్లోగా పూర్తి చేసి మిషన్ భగీరథ యాప్ లో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. సర్వే నిర్వహణలో పంచాయతి కార్యదర్శు లు, ఐకెపి, వ్యవసాయ శాఖ ఏఈవోలు, గ్రామీణాభివృద్ధి క్షేత్రస్థాయి సిబ్బంది, అంగన్వాడీ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొనున్నారని అన్నారు.

### సిబ్బంది క్షేత్రస్థాయి తనిఖీల్లో

ప్రతి ఇంటి యాజమాని పేరు, చిరునామా, నల్లా ఫోటోలను సర్వేలో తీసు కుంటారని తెలిపారు. సర్వే ప్రక్రియకు ప్రజలు సహకరించాలని ఆయన సూచించారు. మంచినీటి సరఫరా తీరుతెన్నులను తెలుసుకునేందుకు అలాగే ప్రజలు నీటిని ఎలా సద్వినియోగం చేసుకుంటున్నారు, ఎక్కడైనా నీటి సమస్య ఉందా ఏదైనా కాలనీలకు నీరు సరఫరా చేయాలా అనే అంశాలపై పూర్తి వివరాలని సేకరిస్తారని తెలిపారు. వీటన్నింటినీ ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్‌లో నమోదు చేసి పది రోజుల్లోగా ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తామని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా వివరాలు తెలుసుకున్న అధికారులు, యాజమాని పేరు, చిరునామా, ఆధార్ నంబర్, ఫోన్ నంబర్‌తో సహా కుటుంబ సభ్యుల వివరాలు, సరిపడా నీళ్లు వస్తున్నాయా లేదా తదితర 11 రకాల వివరాలు సేకరిస్తారన్నారు. వీటన్నంటినీ తొలుత గ్రామ, మండల స్థాయిలో క్రోడీకరించి ఆపై ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని, ఈ వివరాలను పారదర్శకంగా యాప్ లో ఎప్పటికప్పుడు నమోదు చేస్తారన్నారు. సర్వే వల్ల రానున్న రోజుల్లో తాగునీటి సమస్యకు పరిష్కారం లభించనుందని అన్నారు. సర్వేపై ప్రతి రోజు నివేదికలు అందచేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నరేష్, ఎంపిడిఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం రమేష్‌కు విశిష్ట సేవా పురస్కారం




నెక్కొండ జూన్ 10 మేజర్ న్యూస్ (సూర్య): నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం పాటుపడుతున్న గడ్డం రమేష్ సేవలను గుర్తించిన అంతర్జాతీయ మా నవ హక్కుల సమాఖ్య విశిష్ట సేవా పురస్కారాన్ని ప్రధానం చేసింది, హైద్రాబాద్‌లో కొనసాగుతున్న మాఖ్య జాతీయ సమావేశం లో ఈ పురస్కారాన్ని సంస్థ రాష్ట్ర అధ్యక్షులు జన్ను అనిల్ కుమార్ ఆదివారం ప్రధానం చేశారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేసి అందిస్తున్న నాణ్యమైన విద్య గురించి తెలియని నిరుపేదలకు,ముఖ్యంగా దళిత ఆదివాసీ ప్రజలకు తెలియచేసి,వారిని ఒప్పించి మెప్పించి గురుకుల పాఠశాలల్లో ఆ పిల్లలకు విద్యనందిస్తున్న రమేష్ సేవలు ప్రశంసనీయమన్నారు.బాల్య వివాహాల నిర్మూలనలో,బాలలను పనిలో కాకుండా బడిలో ఉంచాలని ప్రచారం చేస్తున్న రమేష్ కు విశిష్టసేవా పురస్కారం లభించడం హర్షనీయమని గడ్డం రమేష్ క్లాస్మేట్స్ రెండవ అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ షేక్ అబ్దుల్ నబి, కన్స్యూమర్స్ కౌన్సిల్ స్టేట్ వైస్ చైర్మన్ బూర్గుపల్లి శ్రవణ్ కుమార్, నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈదునూరి వెంకన్న, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాటిపల్లి శివకుమార్ తదితరులు అభినందించారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనుల పరిశీలన

### నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ గడువులోగా పూర్తి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ

తాడ్వాయి జూన్ 10మేజర్ న్యూస్ సూర్య : అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని అన్నారు.సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ తాడ్వాయి మండలంలోని ఇందిరానగర్,కామారం పీటీ,రెడ్డిగూడెం గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్య సంవత్సరంలో తరగతులు పున ప్రారంభం అయ్యే లోపు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారులను ఆదేశించారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నా పాఠశాలలలో బడి బాట కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని విద్య శాఖ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా



విద్యాశాఖ అధికారి పాణిని,మండల ప్రత్యేక అధికారి అలెం అప్పయ్య , సమగ్ర శిక్షణ అభియాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డకు చేయూత

### సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

తాడ్వాయి జూన్ 10మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని నార్లపూరు గ్రామానికి చెందిన పేదింటి బిడ్డ చదువుల తల్లి సంకే పల్లవి ఐఐటి ముంబాయి ఎంటెక్ ఇన్ టెక్నాలజీ అండ్ డెవలప్మెంట్,గేట్ ఓవరాల్ ర్యాంక్ 104 సాధించి సీటు సంపాదించి నందుకు గ్రామ కమిటీ అధ్యక్షులు మొక్క శ్రీను ఆధ్వర్యంలో వారి స్వగృహంలో కలిసి శాలువాతో సత్కరించి అభినందించి ప్రవేశ రుసుం చెల్లించేందుకు ఇబ్బంది పడుతున్నా ఫీజు డెబ్బై వేల రూపాయలు అందించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ చదువుల సంకే పల్లవి దేశంలోనే అత్యున్నత ముంబాయి ఐఐటి లో ప్రవేశం పొందిందని పేద విద్యార్థి కావడంతో ఐఐటి లో సీటు సంపాదించి ప్రవేశ రుసుం కొరకు ఇబ్బంది పడుతున్నా తరుణంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం



తెలుసుకొని విద్యార్థినికి ప్రవేశ రుసుం ఫీజు చెల్లించమని అన్నారు. ఫీజుతో పాటు ఇతరత్రా ఖర్చులను భరిస్తం అనీ పై చదువులు చదివే విద్యార్థిని,విద్యార్థులకు ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్,తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్,మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అరెం లచ్చుపటేల్,జిల్లా నాయకులు తాండాల శ్రీను,మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర రావు,మండల నాయకులు ఎనగంటి రామయ్య,ఎనగంటి నరేష్,సంకే శ్రావణ్ , రాపోలు సంజీవ్ రెడ్డి , కుక్కల ఉప్పలయ్య , సునవత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి



## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, జూన్ 10, మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి, బడుల్లో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను ప్రజలకు తెలియజేసేందుకు ఉద్దేశించిన 'బడిబాట కార్యక్రమం' పై రాసి, పాడిన పాటను కలెక్టర్ కార్యాలయంలో సోమవారం అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గానుగపహాడ్ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు రవీందర్, యశ్వంతాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు వసంత కలిసి ఈ పాట పాడి రికార్డింగ్ చేయించారని డీఈఓ రాము, కలెక్టర్ కు వివరించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వారిని అభినందిస్తూ ఈ పాటను బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో వినిపించాలని, విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వారి తల్లితండ్రులకు తెలియజేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ శ్రీనివాస్, జీసీడీఓ గౌసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.



## బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి

### బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత

గూడూరు జూన్ 10 ప్రభ న్యూస్ బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని జిల్లా పరిషత్ బాలుర బాలికలు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ సుజాత సదాశివ లు అన్నారు సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర బాలికల ఉన్నత ప్రధానోపాధ్యాయులు ఏ సుజాత సదాశివ ల ఆధ్వర్యంలో బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని సామూహిక ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, ఉపాధ్యాయ బృందం, సిఆర్పి లు, అంగన్వాడీ టీచర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఇతరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



గార్ల జూన్ 10 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రము లోని విశ్వశాంతి విద్యాలయంలో ఉపాధ్యాయుడిగా పని చేస్తు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన మండల పరిధిలోని పాత పోచారం గ్రామానికి చెందిన మల్లికంటి నర్సయ్య కుటుంబానికి పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు దాతలు గంగావత్ రాంసింగ్ నాయక్ ఎస్.కె ఖాదర్ బాబా మార్బల్స్ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూతని అందించారు. సోమవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ పి. రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక చేయూత నందిస్తున్న విశ్రాంత ఇన్కమ్ టాక్స్ అధికారి గంగావత్ రామ్ సింగ్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని పాఠశాల కరస్పాండెంట్ సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ బీరవెల్లి సంజీవరెడ్డి ఖాదర్ బాబా ఉపాధ్యాయులతో కలిసి ఆయన చేతుల మీదుగా 50వేల రూపాయలు విలువ గల బ్యాంకు ఫికస్డ్ డిపాజిట్ బాండును నర్సయ్య భార్య మమతకు పిల్లలు కీర్తి మేఘనలకు అందించారు. ఇద్దరు పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నామని పాఠశాల యాజమాన్యం తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



గూడూరు జూన్ 10 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని ఎంపీటీసీ టు పరిధిలోగల ఎస్సి కాలనీ లో కొద్దిరోజుల క్రితం జన్ను ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మండల టిఆర్ఎస్ నాయకులతో కలిసి జున్ను ఎల్లమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జున్ను ఎల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పి.వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు అనంతరం వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు టిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా సహయ సహకారాలు చేస్తూనే ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో.ప్రధాన కార్యదర్శి నూకలసురేందర్ యాదవ్ సినియర్ నాయకులు వాంకుడోతు కటార్ సింగ్టౌన్ అధ్యక్షులు చీదురు వెంకన్నకో ఆప్షన్ సభ్యులు ఎండి రహీంమాజీ టౌన్ అధ్యక్షులు ఎదునూరి వెంకన్న మండల టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ ఎల్లయ్యసీనియర్ నాయకులు సంపంగి రామన్నయువ నాయకులు నీలం సతీష్ సీనియర్ నాయకులు నీలం వెంకన్న చదువాల వెంకన్న మేనరాతి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# భగీరథ నల్లా కనెక్షన్ల ఇంటింటి సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

వరంగల్ టౌన్, జూన్ 10, మేజర్ న్యూస్: జిల్లాలోని మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ లపై ఇంటింటి సర్వే పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఎన్ ఐ టి దర్గా రోడ్ లోని డిఆర్డీఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మొబైల్ అప్లికేషన్ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జల జీవన్ మిషన్ ద్వారా సర్వే నిర్వహించడం జరుగు తుందని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అవసరాల మేరకు త్రాగునీటిని అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తుందని, ప్రస్తుతం అందిస్తున్న మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు సరిపోతుందా... అనే విషయాలు తెలుసుకునేందుకు సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాలలో ఎంపీడీఒలు, ఏపిఓలు, ఏపిఎం లు టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయితీ సెక్రటరీ లు,ఈజీఎస్, సీసీ ఐకేపీ లను సర్వే అధికారులుగా నియమించడం జరిగిందని అన్నారు. జిల్లా మొత్తం 625 మంది సిబ్బంది కి శిక్షణ ఇచ్చామని 323 జీపీలు సుమారు ఇళ్లు 1, 23, 894. ఈ సర్వే ద్వారా జిల్లాలో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ఎన్ని, నీరు వస్తుందా? లేదా అనే వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని తెలిపారు. సిబ్బంది ప్రతి ఇంటింటికి వెళ్లి నల్లా కనెక్షన్లు చెక్ చేసి కుటుంబ సభ్యుల వివరాలు మొబైల్ యాప్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతీ ఆపరేటర్ రోజుకు 25 నుండి 50 వరకు అప్లికేషన్లు,10 రోజుల్లో పూర్తి చేయాలని, ఈ సర్వే అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా నుండి మొబైల్ అప్లికేషన్ పై హైదారాబాద్ లో శిక్షణ పొందిన మాష్టర్ ట్రైనర్ల చే ప్రొజెక్టర్ ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మొబైల్ అప్లికేషన్ పై వివరించి, సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈ, ఇంచార్జి డిపిఓ రామిరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ వెంకట రమణ రెడ్డి, ఎంపిఓ లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.






# ఏటూరులో కానరాని వే బ్రిడ్జి

**-మరుగున పడ్డ కాంటా**

**-ఓవర్ లోడుతో రోడ్లు ఎక్కుతున్న లారీలు**

**-పట్టించుకోని టీఎస్ఎండీసీ అధికారులు**







కన్నాయిగూడెం, జూన్ 10(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో గత నెల రోజుల నుంచి పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలకి ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది.ప్రభుత్వం ఇసుక క్వారీలకు మాత్రమే అనుమతులు ఇచ్చింది. ఏటూరు ఇసుక క్వారీలకు అనుమతులు ఇచ్చిన టీఎస్ఎండీసీ అధికారులు వే బ్రిడ్జికి అనుమతులు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.గతంలో ఏటూరు గ్రామంలో గిరిజన సొసైటీ ఆధ్వర్యంలో నడిచిన వే బ్రిడ్జి ఇప్పటి వరకు అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు.నిత్యం వందల సంఖ్యలో ఇసుక లారీలు క్వారీల్లో పరిమితికి మించి లోడ్ చేసుకుని దర్జాగా రోడ్లపై వెళ్తున్నా పట్టించుకున్న నాధుడే కరువయ్యారు.ఓవర్ లోడ్ తో నడిచే ఇసుక లారీలతో రోడ్లు గుంతలమయం అవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్వారీల్లో సీరియల్ కోసం ఓవర్ స్పీడ్ తో ప్రయాణించడంతో ప్రమాదాలకు నిలయంగామారే అవకాశం ఉంది. మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం అవడంతో సంబంధిత అధికారులు కూడా చుట్టపు చూపుగా వచ్చి నామమాత్రపు తనిఖీలు చేసి వెళ్తున్నారని ఊహాగానాలు వెలువడుతున్నాయి.నిన్న ఆదివారం రోజున ఏటూరునాగారం సీఐ మండల రాజు వాహన తనిఖీల్లో భాగంగా ఏటూరు క్వారీ నుంచి పరిమితికి మించి లోడ్ తో వస్తున్న లారీలను ఆపి వే బ్రిడ్జి దగ్గర కాంటా వేయగా సామర్థ్యంకు మించి లోడ్ ఉండటంతో పోలీస్ స్టేషన్ కు తరలించి కేసులు నమోదు చేయడం జరిగింది. ఇప్పటికయినా జిల్లా అధికారులు స్పందించి మండలంలో వే బ్రిడ్జి ఏర్పాటు చేసి ఓవర్ లోడ్ ను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

---

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను

## వెంటనే ప్రభుత్వం అమలు చేయాలి



ఎంసిపిఐయు చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్

చెన్నారావుపేట జూన్ 10 (సూర్య మేజర్ న్యూస్): ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని ఎంసిపిఐయు చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. సోమవారం తహసిల్దార్ ఫణి కుమార్ కు ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కోరుతూ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. అనంతరం ఎంసిపిఐయు చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సుమారు ఆరు నెలలు అవుతున్నదని ఎన్నికల ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేశారని చేసిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలన్నారు. వృద్ధులకు రూ.4వేల పింఛన్ ఇవ్వాలని వికలాంగులకు రూ.6వేలు పింఛన్ ఇవ్వాలన్నారు. ప్రతి మహిళకు నెలకు రూ.2500లు గ్యాస్ సిలిండర్ కు రూ. 500 ల కు నేరుగా లబ్ధిదారులకు అందించాలన్నారు. రెండు లక్షల రూపాయలు రైతులకు రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని కౌలు రైతులకు రైతుబంధు, వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న కారణంగా అన్ని బ్యాంకులలో పంట రుణాలు తక్షణమే ఇవ్వాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మెరుగైన పద్ధతుల్లో అమలు చేసి అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని, పేద విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వ పాఠశాలల్లో, కాలేజీలలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలని, పోడు వ్యవసాయదారులకు పట్టాలు అందించాలని, రేషన్ కార్డులు లేని వారికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మొర్రి శ్రీను, సాంబయ్య, అచ్చా నాయక్, గోరెమియా, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

---



## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను వెంటనే పూర్తి చేయాలి

**స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం. కోట కనకయ్య**

**అమ్మ ఆదర్శ పాఠశాలల సందర్శన**

కేసముద్రం, జూన్ 10, మేజర్ న్యూస్ (సూర్య): అమ్మ ఆదర్శ పాఠశాలకు ఎంపికైన పాఠశాలల్లో చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలని తాళ్ల పూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అన్నారు. సోమవారం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య కాంప్లెక్స్ పరిధిలోని వాచ్య తండ, నరసింహుల గూడెం, బోడ మంచ్య తండ, గుడి తండ, రాజీవ్ నగర్ కాలనీ, మాన్ సింగ్ తండ, కొత్తూరు, పెద్దమోరి తండ ప్రాథమిక పాఠశాలలను,రంగాపురం ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి ఆయా పాఠశాలల్లో పనులను, బడిబాట కు సంబంధించిన వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్య మాట్లాడుతూ.. బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.వర్షాకాలం నేపథ్యంలో వర్షాలు కురిసి పనులు నిలిచిపోయే అవకాశం ఉన్నందున వెంటనే పనులు పూర్తి చేయాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ నేరేళ్ల పద్మ తోపాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



---

## ఉరి వేసుకుని రాజకీయ సీనియర్ నాయకులు చెలుమల్ల సాంబ రెడ్డి ఆత్మహత్య



పరకాల రూరల్ జూన్ 10 మేజర్ న్యూస్: నడికుడ మండలం రాయపర్తి గ్రామానికి చెందిన పలు రాజకీయ పదవులు పొందిన రాజకీయ సీనియర్ నాయకులు చేలుమల్ల సాంబ రెడ్డి సీనియర్ బిజెపి నేత గ్రామ శివారులో ఒక చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం జరిగింది. మృతుడి భార్య సులోచన వివరాల ప్రకారం మా భర్త సాంబ రెడ్డి గత మూడు సంవత్సరాల నుండి బీపీ షుగర్ వ్యాధులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని అట్టి వ్యాధులకు మందులు వాడకుండా మద్యానికి బానిసై మద్యం రోజు తాగుతూ ఇంట్లో గొడవకు దిగేవాడని అదేవిధంగా ఆదివారం రాత్రి మద్యం తాగి ఇంటికి వచ్చిన సాంబ రెడ్డిని నేను మా కుటుంబ సభ్యులు మందలించగా సోమవారం ఉదయం 5 గంటలకు ఇంటి నుండి బయటికి వెళ్లడం జరిగిందని ఎంత వెతికినా దొరకకపోవడంతో గ్రామస్తుడైన మహమ్మద్ యాకుబ్ పాషా. ఫోన్ చేసి మార్త స్వామి భూమి వద్ద సాంబ రెడ్డి చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందడం జరిగిందని సమాచారం తెలపడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకునే సరికి నా భర్త సాంబ రెడ్డి మృతి చెంది వికట జీవిగా పడి ఉన్నాడని మృతుడి భార్య సులోచన తెలియజేశారు నా భర్త మృతికి ఎలాంటి అనుమానాలు లేవు అని మద్యానికి బానిస కాగా మద్యం తాగవద్దు అని కుటుంబ సభ్యులు తెలిపే సరికి జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని తెలియజేశారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పరకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.

# ముగిసిన ఉచిత కరాటే శిక్షణ శిబిరం

పరకాల ,జూన్ 10, మేజర్ న్యూస్: క్రియేటివ్ కరాటే డో ఆధ్వర్యంలో మే 1 నుండి జూన్ 10 వరకు నిర్వహించిన ఉచిత కరాటే శిక్షణ శిబిరం సోమవారంతో ముగిసింది . గత 33 సంవత్సరాల నుండి మా సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ అవకాశం ను మండల కేంద్రం లోని వివిధ గ్రామాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడం చాలా తృప్తినిచ్చిందని క్లబ్ వ్యవస్థాపకులు మాడ సంపత్ అన్నారు .40 రోజులుగా సెల్ఫ్ డిఫెన్స్ , నాన్ చాక్స్, సింగిల్ , డబుల్ స్టిక్, స్పాడ్స్ ,కటా స్పారింగ్ విభాగంలో విద్యార్థులు






చాలా ఆసక్తి చూపించారని తెలిపారు. వేసవి శిక్షణ లో ఎంతో ఓపికతో మెలకువలు నాతో పాటు మాస్టర్స్ బొట్ల స్వామి, గడ్డం రాజు, పోచంపల్లి రితిక, మహ్మద్ జమీల్ ఉన్నారని తెలిపారు. శిక్షణ పొందిన వారిలో వారియొక్క ప్రతిభ ను గుర్తించి వారికి బెల్ట్ ప్రదానం చేయడం జరిగిందని సంపత్ పేర్కొన్నారు. బెల్ట్ ప్రధాన కార్యక్రమానికి తెలంగాణ చీఫ్ పాలకుర్తి పాపయ్య ముఖ్యఅతిథిగా హాజరైనట్లు ఆయన తెలిపారు. ఉచిత కరాటే శిక్షణ ప్రతి గురువారం ఆదివారం రెగ్యులర్ ఉంటుందని ఆసక్తి గలవారు సంప్రదించాలని మాడ సంపత్ తెలిపారు.

## పూణేలో వైద్యరత్న అవార్డును స్వీకరించిన ఆర్ఎంపీ వైద్యులు




గోవిందరావుపేట, జూన్ 10 (మేజర్ న్యూస్ సూర్య): కరోనా సమయంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించిన ఆర్ఎంపీ వైద్యులు కళ్యాణపు వేణుగోపాల స్వామి సోమవారం పూణేలో వైద్యరత్న అవార్డును స్వీకరించారు. మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన కళ్యాణపు వేణుగోపాలస్వామి ఆర్.ఎం.పి, పిఎంపి అసోసియేషన్ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఆర్ఎంపి వైద్యులుగా గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలతో మమేకమై చికిత్స అందిస్తున్నారు. ఈ క్రమంలో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో వేణుగోపాలస్వామి వైద్య సేవలు గుర్తించి వైద్య రత్నగా అవార్డు ప్రకటించారు. సోమవారం బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ ఆధ్వర్యంలో పూణేలో జరిగిన సమావేశంలో వేణుగోపాల స్వామికి వైద్యరత్న అవార్డును అందజేశారు. మారుమూల గ్రామానికి చెందిన వేణుగోపాలస్వామి కి ఈ అవార్డు దక్కడం పట్ల మండలంలోని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## గురుభక్తి చాటుకున్న

## పూర్వ విద్యార్థులు



గూడూరు జూన్ 10 మేజర్ న్యూస్ (సూర్య): మండలం లోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గణిత ప్రైవేట్ ఉపాధ్యాయుడు జన్నూరు కుమారస్వామి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా మృతుడు కుమారస్వామి వద్ద విద్యనభ్యసించిన 2011 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు తమకు విద్యను బోధించిన గురువు కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని దృక్పథంతో సోమ వారం రోజున మృతుడు కుమారస్వామి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయంగా 12,500 రూపాయలు 75కేజీల బియ్యాన్ని అందించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు డి రాజేష్,బి అజయ్,ఎండి సమీర్, ఏ రంజిత్, ఈ ప్రశాంత్, సి హెచ్ హరీష్, పి వెంకటేష్, వి అనిల్,పి అఖిల్, వి సంతోష్, డి వెంకటేష్, కె అరుణ్, బి పురుషోత్తం, కే అశ్విని,,బి సంతోష్, సంధ్య, మమత, సిహెచ్ మానస, సిహెచ్ సుకన్య లు పాల్గొన్నారు.

## నీటిలో తేలియాడుతున్న వ్యక్తి

### చనిపోయాడనుకుంటే బతికుండి షాకిచ్చాడు

### కంగుతిన్న పోలీసులు... హనుమకొండలో ఘటన

### వైరల్ అవుతున్న వీడియో



హనుమకొండ, జూన్ 10, మేజర్ న్యూస్: నీటిలో ఓ వ్యక్తి 5 గంటల పాటు తేలియాడుతుంటే అందరూ చనిపోయాడనుకున్నారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎవరా వ్యక్తి ... ఆత్మహత్య చేసుకున్నాడా ఎం జరిగిందోనంటూ అందరు ఉత్కంఠగా చెరువు గట్టు పై ఉండి వేచి చూస్తున్నారు. ఇంతలో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అతడిని బయటకు తీసేందుకు యత్నించిన పోలీసులు వ్యక్తి బతికి ఉండడంతో షాక్కు గురయ్యారు. హనుమకొండ లోని రెడ్డిపురం కోవెలకుంటలో ఓ వ్యక్తి సోమవారం ఉదయం ఏడు గంటల నుండి 12 గంటల వరకు నీటిలోనే తేలియాడుతున్నాడు. గమనించిన స్థానికులు కేయూ పోలీసులకు, 108 సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నీటిలో తేలియాడుతున్న వ్యక్తి ని బయటకు లాగారు. కానీ అతడు ప్రాణాలతో ఉండడంతో వారు షాక్ కు గురైన్నారు. ఆ వ్యక్తిని నెల్లూరు జిల్లా కావలికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. 10 రోజుల నుండి గ్రానైట్ క్వారీలో రోజుకు 12 గంటల పాటు ఎండ కు పని చేసినట్లు చెప్పాడు ఆ వేడి తట్టుకోలేక నీటిలో సేద తీరడానికి వచ్చినట్లు పోలీసులకు తెలిపాడు అప్పటి వరకు ఎంతో టెన్షన్గా ఉన్న స్థానికులు నీళ్లలోంచి వ్యక్తి నడిచి రావడంతో షాక్ కు గురి కావడమే కాకుండా ఆశ్చర్యానికి లోనయ్యారు.

## ప్రతి రెండవ సోమవారం వాజేడు మానసిక వైద్యుల రాక



వాజేడు జూన్ 10 మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా వైద్య అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య ఆదేశాల మేరకు వాజేడు, పేరూరు ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న గ్రామాలలో మానసికంగా బాధ పడుతున్న చిన్నపిల్లలుతో పాటు పెద్దవారికి మానసిక వైద్య నిపుణులు డాక్టర్ నర్మద ఆధ్వర్యంలో ప్రతి నెలలో రెండో సోమవారం రోజున వారికి పరీక్షల నిర్వహిస్తున్నట్లుగా తెలియజేశారు మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరిధిలోని గ్రామాలలో ఉన్న మానసిక రోగులను గుర్తించి వారిని వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకు రాగలరని డాక్టర్ నర్మద వైద్య సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు కొమరం మహేందర్, మధుకర్, హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి ఆశ కార్యకర్త పాల్గొన్నారు.

### రెడ్ క్రాస్ మొబైల్ మెడికేర్ యూనిట్ అద్వర్యంలో

# కామారెడ్డిపల్లె గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం

### హాజరైన డాక్టర్ విజయచందర్ రెడ్డి





పరకాల రూరల్ జూన్ 10 మేజర్ న్యూస్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం పరకాల మండలం, కామారెడ్డిపల్లె గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో వయోవృద్దులకు ఉచిత సంచార వాహన వైద్య సేవల ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరానికి ముఖ్య అతిథిగా హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి హాజరై ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించి వృద్దులకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగాచైర్మన్ మాట్లాడుతు తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసేబిలిటీస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో వయో వృద్దులకు సేవలందించాలనే లక్ష్యంతో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వృద్దులకు బిపి. షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి (121) మందికి ఉచితంగా మందులు అందించటం జరిగిందని తెలిపారు.ఈ ఆరోగ్య శిబిరంలో హనుమకొండ రెడ్ క్రాస్ డాక్టర్లు : జి. డా. జి. కిషన్ రావు, డా. మొహమ్మద్ తహార్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది : గుల్లెపెల్లి శివకుమార్, గంగాధర్, పవన్, రమేష్, రాజు, గ్రామస్తులు: కాసగాని రాజ్ కుమార్, కొమ్మిడి మహేందర్ రెడ్డి మరియు వృద్దులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

మొదటి పేజీ తరువాయి..

ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల తమ సమస్యలపై కలెక్టర్ కు మొత్తం 81వినతులు సమర్పించారు. రెవిన్యూ శాఖ కు సంబంధించినవి 55, పౌర సఫరాల శాఖ 4, వైద్య ఆరోగ్య శాఖ 4, సంక్షేమ శాఖ 4, ఇతర శాఖలకు సంబంధించినవి 14, మొత్తం 81 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ డీఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీవోలు సిదం దత్తు, కృష్ణవేణి లతో కలిసి దరఖాస్తుల స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను మానవతా దృక్పథం తో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

**ప్లాస్టిక్ నియంత్రణ మార్పు జిల్లా అధికారుల నుండే రావాలి...**

పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తున్న సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నియంత్రించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారుల ఉద్దేశిస్తూ కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ను నియంత్రించే మార్పు ముందు జిల్లా అధికారుల నుండే రావాలని, తద్వారా మండల గ్రామస్థాయిలలో పూర్తిగా నియంత్రించుటకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్లాస్టిక్ ను నియంత్రించాలని, దానికి ప్రత్యామ్నాయంగా జ్యూట్ బ్యాగులు, పేపర్ కవర్లను వినియోగించాలన్నారు. సమావేశంలో ఆర్డీవోలు సీతం దత్తు, కృష్ణవేణి, డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, జడ్పిసిఈఓ రామిరెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టెస్కాబ్ అధ్యక్షులుగా మార్నేని రవీందర్ రావు



హనుమకొండ , జూన్ 10, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సహకార ఎపెక్స్ బ్యాంక్ అధ్యక్షులుగా మార్నేని రవీందర్ రావు ను నియమిస్తు సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసింది, ఉపాధ్యక్షులుగా హైదరాబాద్ డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యను నియమించిం ది. సహకార సంఘాల రిజిస్ట్రార్ డైరెక్టర్ హరిత మార్నేని రవీందర్ రావుకు నియామక పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా మార్నేని రవీందర్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును మర్యాద పూర్వకంగా కలిశారు. వివిధ జిల్లాల డిసిసిబి చైర్మన్‌లు మార్నేని రవీందర్ రావు కు శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

మొదటి పేజీ తరువాయి..

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా 21 ఆర్జీలను స్వీకరించి, వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, పరిష్కరించేందుకు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అడవి కేశ్వాపూర్ గ్రామం, జనగామ మండలానికి చెందిన బి. అరుణ్ కుమార్ నిబంధనలకు విరుద్ధంగా నకిలీ మరణ ధృవీకరణ పత్రం జారీ చేసిన దానిపై విచారణ జరిపించుట కొరకు దరఖాస్తు చేసుకున్నారు. రాఘవాపూర్ గ్రామం, స్టేషన్ ఘన్పూర్ మండలానికి చెందిన సింగపురం రాజు తమ తండ్రి పేరిట ఉన్న ల్యాండ్ ను రికార్డులలో నమోదు చేయుట గురించి దరఖాస్తు చేశారు. ఉప్పుగల్లు గ్రామం జాఫర్గడ్ మండలానికి చెందిన వెన్న కళావతి 120 గజాల తమ ప్లాటు విషయమై తమకు రక్షణ కల్పించాలని ఆర్జీ ద్వారా కోరారు. జనగామ మండలం, కుర్మ వాడకు చెందిన సాధన భూలక్ష్మీ, 80 ఏళ్ల వయసు, తమ కుమారులు, కుమార్తె సరిగ్గా చూడకుండా తమ ల్యాండ్ ను రాసివ్వాలంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నందున సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించనైనది. గోవర్ధనగిరి గ్రామం రఘునాథపల్లి మండలానికి చెందిన రైతులు తమ భూమికి సంబంధించి హద్దురాళ్ళను నిర్ణయించుటకు దరఖాస్తును సమర్పించినారు. ప్రజావాణిలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డీఈఓ రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి, డీడబ్ల్యూఓ జయంతి, డీఏఓ వినోద్ కుమార్, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల దాడుల్లో నమ్మలేని నిజాలు

**ఒకేరోజు 50 కేసుల నమోదు**

**298 టన్నుల అదనపు ఇసుక రవాణా గుర్తింపు**

**మైనింగ్, రెవెన్యూ, రవాణా శాఖ అధికారుల పనితీరుపై జిల్లా వ్యాప్తంగా చర్చ**

ములుగు, సూర్యా ప్రతినిధి జూన్ 10 (మేజర్ న్యూస్) : రోజురోజుకు పెరుగుతున్న ప్రమాదాల నివారణకు జిల్లా ఎస్పీ శబరిష్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇసుక లారీల రవాణా వల్లే ప్రమాదాలు పెరుగుతున్నాయని గుర్తించిన ఎస్పీ ఇసుక రవాణా లారీలపై నిగా పెట్టారు. అక్రమ లోడింగ్ తో వెళుతున్న లారీలను, వాహన పత్రాలు సరిగా లేని లారీలను జిల్లా వ్యాప్తంగా గుర్తించి కేసు నమోదు చేసేందుకు ఆదివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఒకేరోజు పోలీసు నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్ లో 50 కేసులు నమోదు కావడం, 298 టన్నుల ఇసుక అక్రమంగా తరలిస్తుండటం పోలీసులు గుర్తించారు. ఒక్కరోజు పోలీసు స్పెషల్ డ్రైవ్ లో ఇసుక అక్రమ రవాణా ద్వారా ప్రభుత్వ ఆదాయం లక్షల్లో వ్యత్యాసం వస్తుండగా గత కొన్ని నెలలుగా కోట్లల్లో ప్రభుత్వ ఖజానాకు ఇసుకసురులు ఏ విధంగా ప్రభుత్వ ఖజానాకు చిల్లు పెడుతున్నారో అర్థమవుతుంది. నిత్యం వేలాది లారీలలో ఇసుక తరలుతుండగా రెవెన్యూ అధికారులు, రవాణా శాఖ అధికారులు, మైనింగ్ అధికారులు ఎందుకు తమతమ విధులను సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నారని జిల్లా వ్యాప్తంగా చర్చ సాగుతుంది. అక్రమ ఇసుక రవాణాతో ప్రభుత్వ ఖజానాకు కోట్లలో నష్టం వాటిల్లుతుంది. ఏది ఏమైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి ఇసుక అక్రమ రవాణాపై నిత్యం నిఘా పెంచాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.



## ప్రయాణికులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

వేలేరు , మే 10 సూర్య న్యూస్ ఆర్టీసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా వేలేరు మండలం ఎర్రబెల్లి గ్రామం నుండి హనుమకొండ వరకు నూతన ఆర్టీసీ బస్సు సేవలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు ఉచిత బస్సు సౌకర్యం ను వినియోగించుకోవాలని కోరారు. చదువుకునే యువతి, యువకుల కోరిక మేరకు కొత్తపల్లి మార్గం గుండా హనుమకొండ కు ప్రయాణ మార్గం గుండా ఆర్టీసీ రవాణాను ప్రారంభించడం జరిగిందన్నారు. ఎర్రబెల్లి నుండి హనుమకొండకు సుమారు 40కిలో మీటర్ల దూరం ఉన్నప్పటికీ ఎర్రబెల్లి గ్రామ ప్రజల సౌకర్యార్థం, గ్రామ యువతి యువకుల కోరిక మేరకు ఆర్టీసీ సేవలను ప్రారంభించామని, ఆర్టీసీ ద్వారా తెలంగాణ ప్రజలకు మరింత సేవలను అందించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ వరంగల్ ఆర్ఎం వసంత, డిప్యూటీ ఆర్ఎం భానుకిరణ్, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ, తహశీల్దార్ కొమి, గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బిజెపిలో చేరే యువతకు ప్రోత్సాహం



## బిజెపి జిల్లా నాయకులు గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

## కాల్ నాయక్ తండాకు చెందిన యువత బిజెపిలో చేరిక

చెన్నారావుపేట జూన్ 10 (సూర్య మేజర్ న్యూస్): భారతీయ జనతా పార్టీలో చేరుతున్న యువతకు ప్రోత్సాహం ఉంటుందని బిజెపి జిల్లా నాయకులు గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. చెన్నారావుపేట మండలంలోని కాల్ నాయక్ తండ గ్రామంలో బిజెపి పార్టీలో చేరికల కార్యక్రమాన్ని వడ్డెపల్లి నర్సింహారాములు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండలంలోని కాల్ నాయక్ తండా గ్రామం నుండి యువకులు వివిధ పార్టీల నుండి బిజెపి పార్టీలో చేరారు.పార్టీలో చేరిన యువతకు గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బిజెపి కండువాలు కప్పి ఆహ్వానించారు. కాల్ నాయక్ తండ గ్రామానికి చెందిన గుగులోతు హరిచంద్ర ప్రసాద్, బానోతు రాజకుమార్, గుగులోతు సాగర్, బానోతు మహేందర్, ఆంగోతు కళ్యాణ్, జాటోతు రాజ్ కుమార్, జాటోతు హేమంత్, గుగులోతు అనిల్, గుగులోతు నగేష్, గుగులోతు అంజి, బానోతు దేవేందర్, బానోతు తరుణ్, బానోతు వీరు, బానోతు నరేష్, లకావత్ తరుణ్, ధారావత్ సంతోష్, గుగులోతు రాకేష్, బానోతు నవీన్, కుర్ర అనిల్ తదితరులు బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో అత్యధికంగా ఉన్న యువతకు ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు.యువతకు ప్రోత్సాహం ఇస్తూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా



కాపాడుకుంటానన్నారు.యువతకు కూడా రాజకీయాల్లో ఎన్నో అవకాశాలు ఉంటాయని కావున యువత కూడా బిజెపి పార్టీలో చేరాలని తెలిపారు. ముందు ముందు చేరే యువతకు కూడా అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, చెన్నారావుపేట మండల కన్వీనర్ దామెరుప్పుల శేఖర్, చెన్నారావుపేట మండల నాయకులు దుంకదువ్వ రంజిత్, ఎర్ర రాజు, బక్కతట్ల రవీందర్, మురహరి విజయ్, చెన్నారావుపేట మండల యువమోర్చా అధ్యక్షులు కొనుకటి నవీన్ రెడ్డి, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## టి.ఎస్.టి.ఏ.బి చైర్మన్‌గా మార్నేని రవీందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నిక

### శుభాకాంక్షలు తెలిపిన పి.ఏ.సి.ఎస్ చైర్మన్ దొంగల రమేష్

గీసుగొండ జూన్10 మేజర్ న్యూస్( సూర్య )హైదరాబాద్ లో నిన్న జరిగిన తెలంగాణ స్టేట్ కోపరేటివ్ అపెక్స్ బ్యాంక్ టి.ఎస్.టి.ఏ.బి చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మార్నేని రవీందర్ రావును మొగిలిచర్ల పిఎసిఎస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ దొంగల రమేష్ సన్మానించారు.ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన మార్నేని రవీందర్ రావును వరంగల్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్లు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కుందూరు వెంకటేశ్వర్ రెడ్డి, కందుల శ్రీనివాస్ రెడ్డి,హరి ప్రసాద్, జగన్మోహన్ రావు, శ్రీనివాస్,రవి రాజు,ఉపేందర్ రెడ్డి,రమేష్ గోపాలరావు పాల్గొన్నారు.

## 12 నాటికల్లా పనులు పూర్తవ్వాలి

### మండల విద్యాశాఖ అధికారిరాము

### అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను పర్యవేక్షించిన ఎంఈఓ



నెల్లికుదురు జూన్10మేజర్ న్యూస్(సూర్య) : పాఠశాలలు పుఃన ప్రారంభంఅయ్యే జూన్ 12 నాటికల్లాఅభివృద్ధి పనులు పూర్తవ్వాలని మండల విద్యాశాఖ అధికారి గుగులోతు రాము అన్నారు. సోమవారం మండల కేంద్రంలోనిటెంపుల్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనుల నుమండల విద్యాశాఖ అధికారి రాము పర్యవేక్షించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్యతో పాటు ఒత్తిడి లేని విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోభాగంగాఏర్పడిన అమ్మ ఆదర్శ పాఠశాలలఅభివృద్ధి పనులు పాఠశాల పునః ప్రారంభనాటికల్లా పూర్తయి ఉండాలనిఅన్నారు. విద్యార్థులకుఅన్ని సౌకర్యాలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి,అంగన్వాడీ టీచర్తదితరులు పాల్గొన్నారు.

### శరవేగంగా పూర్తయిన అభివృద్ధి పనులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు మండలంలోని హేమ్లాతండాలోనిఎంపీపీఎస్ లోఅమ్మ ఆదర్శ అభివృద్ధిపనులుపాఠశాలఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రమేష్,వివో అధ్యక్షురాలు మంజుల,రేణుకఆధ్వర్యంలో శరవేగంగా పూర్తయినాయనితెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా కృషి చేస్తున్నామని అన్నారు. వారితో పాటు తండావాసులుగుగులోతు భాస్కర్ నాయక్ ఉన్నారు.




## ఇసుక సరఫరాని నిలిపివేసిన కలెక్టర్



జనగామ జూన్10 మేజర్ న్యూస్ సూర్య: ప్రాజెక్టు నిర్మాణ పనులకు సేకరిస్తున్న ఇసుక తీతను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ప్రజలకు హామీ ఇచ్చారు.సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి కార్యక్రమంలో దేవరుప్పల మండల ప్రజలు ఇసుకతీతపై జిల్లా కలెక్టర్ కు ప్రజాప్రతినిధులతో కలిసి వచ్చి వినతిపత్రాన్ని అందించారు. దేవాదుల ఎత్తిపోతల పథకంలో భాగంగా పాలకుర్తి రిజర్వాయర్ నిర్మాణానికి దేవరుప్పల మండలంలోని గొల్లపల్లి చెక్ డ్యామ్ నుండి సేకరిస్తున్న ఇసుకను నిలుపుదల చేయించాలని కలెక్టర్ ను కోరారు. ఇసుకతీత ద్వారా మండలంలో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని పంట పొలాలు ఎండిపోయే పరిస్థితులు ఉన్నాయని ఇసుకతీతను నిలుపుదల చేయించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలకు హామీ ఇస్తూ ఇసుకతీతను తాత్కాలిక నిలుపుదల చేయిస్తామన్నారు.భూగర్భ జలాలు ఇంకిపోకుండా పంట పొలాలు ఎండిపోకుండా ఉండేందుకు అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్ సింగ్,ఆర్డిఓ కొమరయ్య,వ్యవసాయ శాఖ,నీటిపారుదల శాఖ,భూగర్భ జలశాఖ,గనుల శాఖ అధికారుల సాంకేతిక బృందం పర్యటిస్తుందని, అధికారుల బృందం అందజేసిన నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ గ్రీవెన్స్ డే లో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్ రోహిత్ సింగ్ జిల్లా అధికారులు,దేవరుప్పల మండలం ప్రజాప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాప్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్

### ఎగిసి పడిన మంటలు



కేసముద్రం, జూన్ 10, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ మార్కెట్ రోడ్ లో గ్రామీణ వైద్యులు టి.వెంకటేశ్వర్లు కు చెందిన ప్రథమ చికిత్స కేంద్రం కు అనుబంధంగా ఉన్న సాయిరాం మెడికల్ స్టోర్స్ లో సోమవారం రాత్రి సుమారు రెండు గంటల ప్రాంతంలో సంభవించిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో సాయిరాం మెడికల్ స్టోర్స్ తోపాటు, ప్రథమ చికిత్స కేంద్రం సైతం పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో మెడికల్ షాపులోని మెడిసిన్, ప్రథమ చికిత్స కేంద్రం, మెడికల్ షాపులోని వస్తువులు, ఫర్నిచర్ పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఎగిసిపడిన మంటల వల్ల ఆయా గదుల షటర్స్ పూర్తిగా కాలిపో పోవడంతో పాటు గోడలు సైతం బీటలు పారి కూలిపోయే పరిస్థితి నెలకొంది.ఈ అగ్ని ప్రమాదం వల్ల తమకు రూ.15 నుండి 20 లక్షల వరకు నష్టం వాటిల్లినట్టు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఆర్ఐ బాబు సంఘటన స్థలాన్ని సందర్శించి పంచనామా నిర్వహించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు ఆర్ ఐ బాబు తెలిపారు. బాధితులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ఆదర్శ వైద్యుల సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు రవీంద్ర చారి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ నజీర్ అహ్మద్ ప్రభుత్వాన్ని కోరారు.



## మృతురాలి కుటుంబానికి బియ్యం అందచేత

గార్ల జూన్ 10 మేజర్ న్యూస్ ( సూర్య ): అంబేద్కర్ భవన పెయింటర్స్ ఆధ్వర్యంలో తోటి పెయింటర్ శ్రీ నాథ్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి 25 కేజీల బియ్యాన్ని పెయింటర్స్ అందించారు.ఓం శ్రీ పెయింట్ యాజమాన్యం శ్రీను పవన్ కుమార్ ఒదేల్ రామ కృష్ణ మురళి తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిసిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు

### హాజరుకానున్న ఎమ్మెల్యే గండ్ర



చిట్యాల, జూన్ 10 మేజర్ న్యూస్: చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్(సీసీపీఎల్) జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటు మంగళవారం ఫైనల్ తో ముగియనున్నట్లు సీసీపీ ఎల్ అధ్యక్షుడు చింతల మహేందర్ తెలిపారు. ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా ఉత్సాహవంతంగా కొనసాగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నేటితో ముగింపు దశకు చేరుకు న్నట్లు చెప్పారు. నేడు జరిగే ఫైనల్ మ్యాచ్ లో చిట్యాల మండల కేంద్రానికి చెందిన డ్రీమ్స్ - 11, భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన కింగ్స్ - 11 మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు తలపడనున్నట్లు చెప్పారు. టోర్నమెంట్ స్కోర్ వివరాలను'క్రిక్ హీరో' యాప్ లో వీక్షించవచ్చని, విజేతలకు బహుమానాలు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రథమ బహుమతిగా ట్రోఫీ కప్ తో పాటు రూ.70 వేలను, ద్వితీయ బహుమతిగా రూ.30 వేలను అందజేయనున్నట్లు మహేందర్ తెలిపారు.

# స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులకు టెండర్లు ఖరారు



## సిడిఎంఏ ఈఎన్సిలతో సమావేశం



కార్పొరేషన్ సూర్య, జూన్ 10 ,మేజర్ న్యూస్: బల్దియా కు చెందిన పలు స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులకు టెండర్లు ఖరారు చేసినట్లు గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎం డి, సీఈఓ, జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. సోమవారం హైదరాబాద్ లో ఇందుకు సంబందించిన సమావేశం సి డి ఎం ఏ ఈ ఎన్ సి ఆధ్వర్యం లో జరిగిందని తెలిపిన కమీషనర్ మాట్లాడుతూ ఇట్టి టెండర్ల ప్రక్రియ ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిలిచిపోయిన క్రమం లో తిరిగి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇందులో ఈ ఎన్ సి ఛైర్మెన్ గా జీ డబ్ల్యు ఎస్ సి సి ఎల్ ఏం డి , సి ఈ ఓ , బల్దియా కన్వీనర్ గా సభ్యులు గా సి డి ఎం ఏ, హన్మకొండ కలెక్టర్ లు సభ్యులుగా వ్యవహరించారని అన్నారు. ఈ సందర్భం గా నిర్వహించిన సమావేశం లో నగరానికి చెందిన రూ.120 కోట్ల వ్యయం తో చేపట్టనున్న 21 అభివృద్ధి పనులకు టెండర్లు ఖరారు చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడి ఎంఏ దివ్య దేవరాజన్, ఈ ఎన్ సి. జియా ఉద్దీన్, హనుమకొండ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేట్ ఫీజుల దోపిడిని అరికట్టాలి

### పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్



బయ్యారం జూన్ 10 మేజర్ న్యూస్ (సూర్య): నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ ప్రవేట్ కార్పొరేట్ పాఠశాల కళాశాలలో ఫీజులో దోపిడీని అరికట్టాలని అదేవిధంగా ఫీజులో నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సోమవారం బయ్యారం మండల కేంద్రంలోని పిడిఎస్యు నాయకులు శ్రీరామ్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ... బయ్యారం లో అనుమతులు లేకుండా కొన్ని బడా ప్రైవేట్ మరియు పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ అడ్మిషన్లు చేయడమే కాకుండా రిజిస్ట్రేషన్ ఫీజులు సైతం భారీ మొత్తంలో వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అదేవిధంగా ఫీజులు హద్దు లేకుండా మితిమీరి పెంచుతున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి జలగలాగా పట్టిపీడిస్తున్నారని, పేద విద్యార్థుల రక్తం తాగుతున్నారని ఆవేదన వ్యక్తం చెందారు. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల విద్యార్థులకు 25% ఉచితంగా విద్యను అందించాలని అన్నారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల దోపిడి అరికట్టాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కార్తీక్, శ్రీరామ్, మహేందర్, సంతోష్, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరుచాలి

### ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి

### ఉద్యమకారులకు న్యాయం చేయాలి

### టియుఎఫ్ ఫోరం వేదిక వినతి



మల్హార్, జూన్ 10మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చి న హామీలు ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాలని టీయూఎఫ్ ఫోరం ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో పాటు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తమకు సహకరించి తమ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నాయకులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఆదివారం టియూఎఫ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జయశంకర్ జిల్లా మల్హర్రావు మండల కేంద్రమైన తాడిచెర్ల పాత్రికేయుల సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా ఉద్యమ కారులను గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ప్రతి ఉద్యమకారునికి న్యాయం జరిగేలా 250 గజాల స్థలంతో పాటు, గుర్తింపు కార్డులు, పెన్షన్లు, హెల్త్, ఉచిత బస్ పాసులతో పాటు అమరవీరుల కుటుంబాలకు పెన్షన్లు, జార్ఖండ్ తరహాలో ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమ కారులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, భూపాపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య, ఉపాధ్యక్షులు బోయిని రాజయ్య, మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్, ప్రదాన కార్యదర్శి బూడిద సతీష్, ఉపాధ్యక్షులు చొప్పరి రాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సమ్మక్క, మహిళా మండల అధ్యక్షురాలు బండారి యశోద, ఉద్యమకారులు దుబాసి పార్వతక్క, షేక్ చాంద్ పాషా, బడితెల వెంకటస్వామి, మీనుగు నాగేష్, తోకల గట్టయ్య, కోట నవీన్, ఆకుల సదయ్య, ఆకుల రాజేశం, ఊట్నూరి రమేష్, గుంటుకు వసంత, అబ్బనవేని రాజయ్య, బండారి శంకరయ్య, కోట చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.